ప్రచురణ తేదీ : 05-07-2019 రచయిత పేజీని సమర్పించినవారు:______

# పుట్టపర్తి కనకమ్మ

## మొదటి మజిలీ.

కర్త:—
శ్రీమతి పుట్టపర్తి కనకమ్మ.

# తొలిపలుకు


అస్తమించిన మహనీయునికి - ఒక కావ్యంకాదు - వెయ్యి వ్రాసినా చంద్రునికి నూలుపోగే అవుతుంది. ఆయన జీవిత తపస్సూ సాధించిన మహాఫలం - మన దేశచరిత్రలోనే కాదు - ప్రపంచచరిత్రకే - అత్యాశ్చర్యాలు. ఆయనౌన్నత్య శిఖరాల్ని - మేమేకాదు — ఏకవిన్నీ అందుకోలేదు. కారణమేమంటే - మేము ఋషులు కాకపోవటమే. భారతజాతి - తన ఆంతరిక జీవనాన్ని ఒకసారి వ్యక్తీకరిస్తే - ప్రపంచమంతా దిగ్భ్రమ చెందేటట్లు — అలావుంటుంది.

పాఠకుల్ని మేమేమని కోరేది! చదివి ఆనందపడమనా? దుఃఖపడమనా? ఒక అనర్ఘరత్నాన్ని పోగొట్టుకొన్న జనులు ఎలా సంతోషిస్తారు? ఇక మా దుఃఖం యిదిగో చూడండి అనేదా? ఇంతమాత్రం దుఃఖం భారతదేశంలో ఎవరికి లేదు? కనుక - మేమేమీ చెప్పం. పాఠకులకు మా నమోవాకాలు.

ఈ పుస్తకానికి ఒకరిద్దరు మిత్రులు ద్రవ్యసహాయం చేశారు. వారిపేర్లు చెప్పటానికి మాకూ యిష్టంలేదు. వారికసలే యిష్టంలేదు.

సెలవు.

"పుట్టపర్తి దంపతులు."



# గాంధీజీ మహాప్రస్థానం.

ఆ॥ ఒకసుమమ్ము నందనోద్యానమందుండి
యిలకుదిగెనదె డెబ్బదేండ్లక్రింద—
అనుదినంబు క్రొత్తలగు తావులనునించి
వచ్చినట్టి త్రోవబట్టిపోయె॥

గీ॥ దానితావులతో సమస్తమ్ము జగము
గమగమాయించె- నొక హోరుగాలివీచె
మతమదావేశ- మంత సుమమ్ము వ్రాలె
సర్వమయము దివ్యపాదకంజములయందు॥

గీ॥ దానివాసన తోగూడ దశదిశాంత
రములు వ్యాపించె కీర్తిగానములు కూడ
కాని- జరిగినలోప మొక్కటియె దాని
తెలుపులో - దాని పసి గమనింపలేదు॥

గీ॥ ఎన్ని సుమములో భువి జనియించుగాని-
ఆసురభిళమ్ము పూవింక యవని లేదు-
మధుకరములెన్నులే - బిట్టు మసలిమసలి
వెనుదిరుగునేమి? గడచిపోయినవి కలలు॥

గీ॥ ఎట్టిమధురాత్మల తపస్సు లివతళించి
హైందవమతంబు పూజ్యతనందినదియొ -
యాఖుష్ముల చంపనే తయారైనజాతి
కీక ఘటించును లేకీర్తి యీజగాన॥

గీ॥ చంపె "జీసస్సు"నాడు పాశ్చాత్యజాతి
చంపె నవయుగ బుద్ధు ప్రాచ్యంబు నేడు -
అందుయిందన నేటి కెందైనగాని
సత్యవాదులకును సుభిక్షంబు లేదు - ॥

గీ॥ దివ్యవిజ్ఞానమున "బుద్ధదేవు" డతడు
చావుతో పోల్చుకొన్న "జీసస్సు" తండు
తోణకు లేనట్టి గృహమేధి తనమునందు
నతని కెవ్వరు సాటిలే రతని కతడె॥

గీ॥ కష్టజహాంశ ప్రపంచ దుఃఖములు విడిచి
యడవులను జేరి - నిర్వాణ మందవచ్చు —
ప్రజలముఖముల హాససంపదలు జూచి
దాన భావించిన మేటి తాతవ్యయొకడె॥

గీ॥ ఉచ్ఛలద్వీచికలు దేహమూపుచున్న -
జలధి హృదయంబు గంభీర శాంతిమయము -
నడచెడుసముద్ర మెక్కడున్నాడొ? యింక -
కెవరు వారికె పెద్దలీభువనమందు॥

గీ॥ అమృతమొల్కుచుండుచున్న - తాతయ్యనోటి
పలుకుబడిపోలె - నమటలవాటు నాడు
గరళమొల్కుచుండు - నన - రాజఘాటుమంట
కగిది - నమవాక్యమే పరిపాటినేడు॥

గీ॥ లలిత లాస్యంబులొనరించు పిలకతోడ
బోసినవ్వుల ముత్యాల పోలుపుతోడ
"తాత" లోకాలకెల్ల చిత్రంబునాడు
తాత జీవములేని చిత్రంబునేడు॥

గీ॥ సార్వభౌముల పాశవశక్తిగూడ
మట్టిమల్లాడె నీజరామయము తనువు
దండిసత్యాగ్రహీ! నేడు ధైర్యమెడలి
నావహాహా! - మృత్యుదేవి బంధములనలిగె॥

గీ॥ నియమబద్ధంబయిన వాక్యనియతిపోలె
ప్రవిమలానందమయము జీవనమునీది
ఉపనిషద్దృష్టి! నీబోధలుర్వినింక
వివిధవ్యాఖ్యానములకు దావిచ్చునేమొ!